కర్నూలు | నంద్యాల
వార్త
22 జనవరి , 2024 సోమవారం పేజీలు 4

# శ్రీరాముని అనుగ్రహం అందరు పొందాలి : నగరూరు రాఘవేంద్ర

**- దేశమంతా రామమయం కావాలి**



**కర్నూలు విద్య, జనవరి 21, ప్రభాతవార్త:** జనవరి 22న అయోధ్యలో శ్రీరామ భవ్య మందిరంలో కొలువుదీరనున్న రామ్ లాల్ల విగ్రహ దర్శనంను భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రాణ ప్రతిష్టాపన చేయడం అందరు గర్వించడం జరుగుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర చెప్పారు. ఆదివారం కర్నూలు నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్, సీతారాం నగర్‌లలో కాషాయ జెండా ఎగురవేయడం..దీపాలు వెలిగిద్దామంటూ ప్రమిదాలు పట్టుకొని ఇంటింటికి జెండాలను కడుతూ కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ జనవరి 22న దేశమంతా రామమయం కావాలని శ్రీరాముడు చిత్రపటాలతో శోభాయాత్రలు చేయాలని, ప్రతి హిందువుని జైశ్రీరామ్‌అని పలకరింపులు చేసుకోవాలని హిందూ ఆరాధ్య దైవం శ్రీరాముడని చాటిచెప్పాలని కోరారు. గుండా అమర్నాథ్, రాంబాబురెడ్డి, ప్రభాకర్, గుండా ఉమాదేవి, మనీ, కళ్యాణి, జానకీ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి..
# బిజెపి కట్టుబడి ఉంది..!

- వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం...చేతల ప్రభుత్వం కాదు
- బిజెపి, జనసేన పొత్తు కొనసాగుతుంది
- తెలుగుదేశం పార్టీతో పొత్తు అదిష్టానం చూసుకుంటుంది
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరీ

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధిః** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని చేతల ప్రభుత్వం కాదని, ప్రజల జీవితాలతో అడుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ అరోపించారు. నంద్యాలలో జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి, నంద్యాల బిజెపి అసెంబ్లీ కనీ ్వనరు అభిరుచి మధు అధ్వర్యంలో సౌజన్య ఫంక్షన్‌హాల్‌లో శక్తి కేంద్ర ప్రముఖులు పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో టిడిపి వైసీపీ ప్రభుత్వాలపై నిప్పులు చేరి గారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టిపెట్టి ప్రపంచ దేశాలు మనవైపు చూసేవి ధంగా ప్రధాన మంత్రి నరేంద్రమోఢీ చేశారన్నారు. ఆంధ్రరాష్ట్ర రాష్ట్రాబి వృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి బలం, రాజకీయ కార్యచరణపై చర్చించేందుకు నంద్యాలకు వచ్చానన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదన్నారు. వైసీపీ ప్రభుత ్వం ఆదుకుందారా..కాదు ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని పేర్కొన్నారు రాష్ట్రా


2లో

# బిజెపిలో.. పెరిగిన జోష్..!

- నంద్యాలలో బిజెపికి జీవం పోసిన అభిరుచి మధు
- భారీ గజమాలతో స్వాగతం
- నవనందుల కోటలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన బిజెపి

*భారతీయ జనతా పార్టీ అంటే మన ఏపీలో అక్కడక్కడ కనిపించేది అలాగే నంద్యాల జిల్లాలో నేటి వరకు ఎక్కడ కనిపించేది కాదు అని అభిరుచి మధు రాకతో నంద్యాలలో బిజెపికి కొత్త ఊపు వచ్చినట్లు అయింది ఇది జనాభిమానమా అభివృద్ధి మధు అభిమానమా అనే రీతిలో నంద్యాల బిజెపిలో ఇంతవరకు కానారాణి జోష్ నాడు పురందేశ్వరి రాకతో కనిపిస్తోంది..*



**నంద్యాల జనవరి22 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లాకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి రాకతో కార్యకర్తలు జిల్లా నలుమూలల నుండి స్వచ్ఛందంగా తరలిరావడంతో ప్రధాన పార్టీలన్నీ ముక్కున వేలేసుకున్నాయి. దీంతో నంద్యాలలో అభివృద్ధి మధు బిజెపి పార్టీకి జీవం పోసినట్లు అయ్యింది. ఎక్కడా లేని విధంగా నంద్యాలలో బిజెపి ఆకాశమంత ఎత్తులో నిలిచినట్లు అధికార ప్రతిపక్ష పార్టీలు ఊహించని రీతిలో బిజెపి భారీ ర్యాలీ జరగడంతో ఇక్కడి నాయకుల దృష్టి అభిరుచి మధు పై పడింది...రాష్ట్రంలో బిజెపి పథకాల ప్రభావం ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు అడుగులు వేస్తుంది.. నంద్యాల జిల్లాలో విజయమే లక్ష్యంగా ముందుకు దూసుకుని వెళ్లేందుకు అభిరుచి మధు భారీగా ప్లాన్ వేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో బిజెపి నాయకులను కార్యకర్తలను అందర్నీ కలుపుకొని ముందుకు నడిపేందుకు సన్నాహాలు ప్రారంభమవుతున్నట్టు అభిరుచి మధు విషయంలో కనిపిస్తోంది. పురందేశ్వరికి భారీ స్వాగతం పలుకుతూ



చెక్కభజనలు కోలాటాలతో స్వాగతం పలకడం విశేషం. స్థానిక బిజెపి కార్యాలయం వద్ద పార్టీ జెండాను మధు నేతృత్వంలో ఆవిష్కరించి అనంతరం పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. మొత్తం మీద నంద్యాల బిజెపి అభిరుచి మధు నిర్వహించిన ర్యాలీకి ప్రధాన ప్రాంతీయ పార్టీలకు వణుకు పుట్టించినట్లు అయ్యింది.



# శిఖరేశ్వర ఆలయం ఈఈఓ పరిశీలన..



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి21, ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంకు చేరువలో ఉన్నా శికరేశ్వర ఆలయంను ఆదివారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఇంజనీరింగు అదికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరివీలించారు. ఈక్రమంలోనే పుష్కరిణీ, పారి ్వంగు తదితర ప్రాంతాలను పరిశీలిస్తు మరమత్తు పనులను చేపట్టాలని ఆదికారులున ఆదేశించారు. అదే విధంగా భక్తులకు అనువైన వాతవరణం కల్పించే విధంగా పచ్చటి వాతవరణం కల్పిస్తు అయా ప్రాంతాల్లో పూల మొక్కలను నాటాలని తెలిపారు. ఈ ఉధ్యానవనం ద్వారా వచ్చే పూలను స్వామివార్ల నిత్య కైంకర్యాలకు వినియేగించుకునే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ఆలయ పరిసర ప్రాంతాలన్నింటిని పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు రామకృష్ణ, జి.మురళీధర్‌రెడ్డి, ఏఈఓ మల్లికార్జునరెడ్డి, పర్యవేక్షకులు కె.అయ్యన్న, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాత ఓటర్ల.. జాబితా సిద్దం చేయండి

- ఈనెల 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ డి మురళీధర్‌రెడ్డి



**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధిః** రాజకీయ పార్టీలు, ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన క్లైయిమ్స్‌ను ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శక తుది ఓటర్ల జాబితా సిద ్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు డి మురళీధర్‌రెడ్డి, ఈఆర్వో, ఏఈఆర్వోలు అదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌హాల్‌లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా వివిధ అంశాలపై ఈఆర్వోలతో మూడవ విడత సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ డి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా పారదర్శక ఓటర్లజాబితా సిద్దం చేయాలని ఈఆర్వో, ఎఈఆర్వోలను అదేశించారు. పాపులేషన్, రేషియో, జండర్ రేషియో, రాజకీయ పార్టీల ఫిర్యాదులు తదితర అంశాలపై రోల్ అబ్జర్వర్ ఆరాతీశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన ఫిర్యాదులు పరిష్కరించారా, ఫిర్యాదులను విచారణ చేసి నిజమైనవి అని తేలితే తుది ఓటర్ల జాబితాలో తొలగించారా లేదా అన్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2024 జనవరి నాటికి18 సంవత ్సరాలు నిండిన యువతీ యువకులందరిని నూతనంగా ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ప్రతే ్యక శ్రద్ద తీసుకోవాలన్నారు. జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు జిల్లా వచ్చి రోల్ జాబితాపై సూచించిన సలహాలను పరిగణలోకి తీసుకొని తుది ఓటర్ల జాబితా రూపకల్పనకు సిద్దం చేశామన్నారు. ఈసమావేశంలో అన్ని నియోజకవర్గాల స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఏకైక పార్టీ టీడీపీ

- బీసీల వెన్ను విరిచే సైకో జగన్ కావాలా
- బీసీల వెన్నుతట్టి ప్రోత్సహించే చంద్రబాబు కావాలా
- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి

**బేతంచెర్ల, జనవరి21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొలుములపల్లెలో మండలస్థాయి జయహో బీసీ కార్యక్రమం నంద్యాల జిల్లా బీసీసెల్ అధ్య క్షులు మల్లికార్జున అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, వలచల రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల జీవితాల్లో మార్పు తెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడేనని వారన్నారు. కుమ్మరి, కమ్మరి, రజకులు, వడ్డెర, బోయ వాల్మీకులు మరియు బీసీలుగా ఉన ్న ప్రతిఒక్కరికి చేయూతనిస్తూ ఆదరణ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాతనే నాడు నందమూరి తారక రామారావు బీసీలకు రాజకీయాల్లో ఇచ్చిన ప్రాధాన్యత వల్లనే రాజ్యాధికారం వచ్చిందని వారన్నారు. రా ష్ట్రంలో ఉన్న బీసీ సోదరులందరూ అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశ్యంతో నాడు టీడీపీ రాయతీ రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరుకు మాత్రమే 56 బీసీ కార్పొరేషన్లు అంటూ చెప్పడం తప్పా వాటలో నిధులు మాత్రం శూన్యమని వారన్నారు. అలాగే బీసీల పై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలు అందరు కలిసి ఏకతాటి పైకి వచ్చి సైకో జగన్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ యల్ల నాగయ్య, మండల సమన ్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, సీనియర్ నాయకుల పోలూరు రాఘవరెడ్డి, డోన్ నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, బుగ్గానిపల్లె రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి, చంద్ర, టైలర్ రాముడు, రామనాథం, లోకేష్ గౌడ్, రవీంద్ర నాయక్, జాకీరుల్లా బేగ్, కౌన్సిలర్ రామాంజనేయులు, సర్పంచ్‌లు నాగరాజు, శ్రీనివాసయాదవ్, జనసేన నాయకులు వీరమహిళ చాముండేశ్వరి, చల్లా మద్దిలేటి, మధు, లాల్‌బాషా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కుల గణన సర్వేకు..
# సర్వర్ సతాయింపు..!

- మందకొడిగా సాగుతున్న సర్వే..
- సర్వేలో వివరాలు నమోదుపై విస్తుపోతున్న వాలంటరీలు..

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేకు రూపొందించిన యాప్ సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సర్వే చేసేందుకు వెళ్తున్న వాలంటరీలు, సచివాలయ ఉద్యోగులు సర్వర్ సతాయిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు.. గత ఏడాది నవంబరు నెలలో ఈ కులగణన సర్వే ప్రారంభం కావాల్సి ఉండగా పలు కారణాలతో వాయిదా పడింది.. ఈ క్రమంలోనే జనవరి 19వ తేది నుంచి మరోసారి కుల గణన సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది.. సర్వే ప్రారంభమైన తొలిరోజే సర్వర్ సమస్య కారణంగా సర్వే మందకొడిగా సాగింది..**

**కోసిగి, జనవరి 21, ప్రభాతవార్త** రెండోవ రోజు సైతం యాప్ సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల సర్వేకు వెళ్లిన వాలంటరీలు, సచివాలయాల ఉద్యోగులు ఒక్కో ఇంటి వద్ద గంటల తరబడి ఉండి సర్వేలో వివరాలు నమోదు చేసిన పరిస్థితి ఏర్పడింది.. ఇక కులగణన సర్వే కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌ను ఓపెన్ చేసేందుకు లాగిన్ కోసం ఐడీ ఎంటర్ చేయగానే యాప్ ఓపెన్ కాకుండా తిరిగి ప్రయత్నించండి.. అని మరోసారి 405 ఎర్రర్ వంటి పలు సాంకేతిక సమస్యలతో సర్వే ప్రక్రియ ముందుకు సాగక పోతుండడంతో ఏమి చేయాలో అర్థం కాక పాలుపోని స్థితిని వాలంటరీలు ఎదుర్కొంటున్నారు.. దీనికి తోడు వాలంటరీలకు ప్రభుత్వం అందించిన బయోమెట్రిక్ డివైజ్‌లతో పాటు ముఖచిత్ర యాప్‌లు పనిచేయక పోవడం వల్ల ఈ సర్వే మరింత ఆలస్యమవుతోంది.. దీనికి తోడు ఈ సర్వేలో వివరాలు మాత్రం చాంతాడులా సుదీర్ఘంగా ఉండడంతో వాటిని నమోదు చేసే విషయంలో తలప్రాణం తోకకు వచ్చినట్లుగా ఫీలవుతున్నారు.. ముఖ్యంగా సర్వేలో వివరాలు నమోదు చేయడంతో పాటు కుటుంబ యజమాని, సచివాలయ ఉద్యోగి, వాలంటీర్ బయోమెట్రిక్ వేయాల్సి ఉంది.. సర్వేలో నివాసితుల పేరు, తండ్రి పేరు, పుట్టిన తేది, కులం, ఉపకులం, మతం, వృత్తి, విద్యార్హత, వైవాహిక స్థితి లాంటి పూర్తి వివరాలతో పాటు వ్యవసాయ భూమి, నివాస స్థలం ఉందా, కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్నారా.. రేషన్ కార్డు వివరాలు, నివాసం ఉంటున్న ఇంటి స్థితి, మరుగుదొడ్డి, తాగునీరు సదుపాయం, పశుసంపద, వంట చేసే విధానం తదితర వివరాలను ఈ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది..దీంతో ఏది తప్పుగా నమోదైన లబ్దిదారుడే నష్టపోవాల్సి ఉంటుంది కావున అన్ని వివరాలను నిదానంగా నిమ్మళంగా నమోదు చేయాల్సి ఉంటుంది..

# ప్రతిపక్షాల విష ప్రచారాలను ప్రజలు నమ్మరు..

: నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా పని చేస్తున్నాం
: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**ప్యాపిలి జనవరి21, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధే ద్యేయంగా పని చేస్తున్నామని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు నమ్మరని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామ సమీపంలో 11 కోట్లతో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజి, 7.66కోట్ల రూపాయలతో నిర్మించిన గోర్రెల పెంపకం శిక్షణదారుల కేంద్రం భవనాలను ఆదివారం మంత్రి బుగ్గన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి మాట్లాడుతూ భూమి పూజను చేసిన రెండేళ్లలోనే భవన నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికి రెండు బ్యాచ్‌లు పూర్తి అయి, నాలుగు బ్యాచ్‌లుకొనసాగుతున్నాయని, చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కలి ్పస్తామన్నారు. హుసేనాపురం పాలిటెక్నిక్ కాలేజిలో చదివి రాష్ట్రస్థాయిలో పదవర్యాంకును సాధించిన జయశ్రీ అనే విద్యార్థిని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన అభినందించారు.


2లో

రాష్ట్రస్థాయిలోనే మొదటి గోర్రెల పెంపకం శిక్షణ కేంద్రం రాష్ట్రంలోనే గోర్రెల పెంపకంపై శిక్షణ కేంద్రాన్ని ప్యాపిలి మండలంలోని హుసనాపురంలో ఏర్పాటు చేశారని పశు సంవర్ధకశాఖ డైరెక్టరు అమరేంద్రకుమార్ తెలిపారు. రాయలసీమ జిల్లాల్లోని 5600 మంది రైతులకు శిక్షణ కల్పించామనిపేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో గొర్రెల పెంపకం అధికమని, పశు సంవర్ధకశాఖకు సంబంధించిన హెల్త్ అసిస్టెంట్ల నియమకాల మెరిట్ లిస్టులో ప్యాపిలి..

# వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**గోనెగండ్ల జనవరి 21 ప్రభాతవార్త** వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్లేనే రాష్ట్రాభివృద్ధి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన గోనెగండ్లలోని బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ముద్దుల మీద ముద్దులు పెడుతూ అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దుతున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆదాయం పెరగలేదు. ఉద్యోగాలు రాలేదని అన్నారు. కరువుతో ప్రజలు అల్లాడుతుంటే సీఎం జగన్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ అరకోర సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధి ఊసే ఎత్తలేదని ఎద్దేవా చేశారు. వేల కోట్ల రూపాయలతో ఆర్డీఎస్ ప్రాజెక్టు తెస్తే దాన్ని కొనసాగించలేక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి చేతులు ఎత్తేశారని మండిపడ్డారు. అనంతకు ముందు ఒంటెడుదిన్నె గ్రామంలో రాత్రి భస చేశారు. అలాగే ఉదయం ఒంటెడుదిన్నె గ్రామంలోని వీదుల్లో పర్యటించారు గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనే, తాగునీటి సమస్య ఉందని గ్రామస్థులు బీవీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను టీడీపీ పరిష్కరిస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను గ్రామంలో ఎగుర వేశారు. అనంతరం సాయంత్రం మండల కేంద్రమైన గోనెగండ్లకు బయలు దేరారు. ఆగ్రామంలో జెండాను ఎగుర వేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు



చేసే అభివృద్ధి పనులను గురించి వివరించారు. అలాగే రైతులతో కలిసి సమావేశం నిర్వహించి, రైతులకు సరైన పంట గిట్టుబాటు ధర కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం అయిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పక్క రాష్ట్రలకు వలస పోతున్నారని అన్నారు. ఇక 2024 ఎన్నికలలో వైసీపీ కి వ్యతిరేకంగా ఓటు వేసి టీడీపీని గెలిపించాలరని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్‌లు ఉతంగా ఇస్తామన్నారు. మహిళలకు బస్సులో ఉత ప్రయాణం, 18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు నెలకు రూ.3000 ప్రతి గ్రామనికి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని టీడీపీ హామీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదిర్శ తిరుపతయ్య నాయుడు, టౌన్ అధ్యక్షుడు టి.రమేష్‌నాయుడు, నూరఅహ్మద్, బారతం రహ ంతుల్లా, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఉట్ల రంగ స్వామి, మిన్నల్లా, చిన్ననేలటూరు నాగన్న, ఎస్ఎన్ మాబువలి, ఐరన్‌బండ మాభాషా, ఫకృద్దిన్, శ్రీధర్‌నాయుడు పాల్గొన్నారు

# అనుమానస్పదలో మైనర్ బాలిక మృతి

- ఆత్మహత్యనా? అత్యాచారామా?



**నంద్యాల క్రైం, జనవరి 21, ప్రభాతవార్తః** నంద్యాల రూరల్ పరిధిలో పాండురంగాపురం కానాల మధ్యలో ఉన్న వెంచర్‌లో 14 సంవత ్సరాల మైనర్ బాలిక ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బాలికది హత్యానా ఆత్మహత్యానా అనుమానస్పదస్థితిలో ఉంది. వివరాల్లోకి వెళ్లితే దారా ప్రేమిల అనే మైనర్ బాలిక పాండురంగాపురంలో వున్న వెంచర్‌లో పనిచేస్తుంది. అక్కడే వున్న నలుగురు వంటచేయమని చెప్పి నంద్యాలకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి రేకుల షెడ్డులో చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని వేలాడుతున్నట్లు నలుగురు చెప్పారు. ఈసంఘటనపై పోలీసులు కేసు నమోదుచేసుకొని హత్యానా ఆత్మహత్యానా అనే విషయాలు పోలీస్ దర్యాప్తులో తేలాల్సి ఉంది. తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు వెంచర్‌లో మైనర్ బాలికను అత్యాచారం చేసి హత్యచేసినట్లు అరోపిస్తున్నారు

# అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించండి

**- వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో యువకులు : టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటి, జనవరి 21, ప్రభాతవార్తః** కర్నూలును అభివృద్ధి చేసే నాయకుడిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కర్నూరలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్‌లో 6వ వార్డుకు చెందిన యువకుడు షాకిర్ బృందం. ఫైరోజ్ రజాక్ అధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వీరికి కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే తనను గెలిపించాలని కోరారు. స్వార్థపు అలోచనలతో తాము రాజకీయాల్లో ఉండడం లేదన్నారు. తన తండ్రిలాగే ప్రజాసేవ చేసేందుకు ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు తెలిపారు. ఇతర పార్టీ నాయకులు ఐదేళ్ళలో ఎంత సంపాదించాలనుకుంటే తాను మాత్రం ఎంత అభివృద్ధి చేయాలని అలోచిస్తానని భరత్ తెలిపారు. మంచి చేసేది ఏవరని ప్రజలు, నాయకులు గుర్తించాలన్నారు. ఇక పార్టీలో చేరుతున్న వారు ఒక లీడర్ దగ్గర ఉండాలన్నారు. పార్టీలు మారే నాయకులకు, విలువ, గుర్తింపు ఉండదని ఆయన సూచించారు. తనను నమ్మి పార్టీలో చేరినవారందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు జహంగీర్ బాషా, ఇబ్రహిం, మెహబూబ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# కోడుమూరు వైసీపీ ఇన్‌చార్జు ఆదిమూలపు సతీష్ ఎంపికపై ఆగని నిరసనలు

### - సంధ్య విక్రమ్ కుమార్ సారధ్యంలో సాగిన ఆంధోళన

### - జగనన్నా.. వచ్చే ఎన్నికల్లో లోకల్స్‌కే ప్రాధాన్యత ఇవ్వండి ... !



**కోడుమూరు, జనవరి 21, ప్రభాతవార్త :** కోడుమూరు వైసీపీ ఇన్‌చార్జుగా ఎంపికైన ఆదిమూలపు సతీష్ నియామకంపై వ్యతిరేక నిరసనలు ఆగడం లేదు. ఇందులో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన గూడూరులో వైసీపీ నాయకులు, ఆశావాహులు సంద్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమం హోరెత్తించారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాల్లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ముందుగా గూడూరు ఎబిఎం చర్చి నుంచి పట్టణ పురవీధుల గుండా వైసీపీ శ్రేణులు ర్యాలీ భారీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆదిమూలపు సతీష్‌కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక పాతబస్టాండు దగ్గర వైఎస్సార్ విగ్రహం కూడలి దగ్గర భారీ భహిరంగ సభను నిర్వహించారు. ఈ సభల్లో రాష్ట్ర వైసీపీ నాయకులు సంద్య విక్రమ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సారధ్యంలో కోడు మూరు నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులమంతా సైనికులా పనిచేస్తామన్నారు. అయితే ఈ ఎన్నికల్లో ఇటీవల రాష్ట్ర వైసీపీ అధిష్టానం ఈ ప్రాంతానికి స్థానికేతరుడైన ఆదిమూలపు సతీష్‌ను కోడుమూరుకు ఇన్‌చార్జుగా నియమించడం సబబుగా లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ స్థానంపై మరో సారి వైకాపా జెండాను ఎగురవ వేసి ఇక్కడ హ్యాట్రిక్ సాధించడమే తమ ధ్యేయమన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో గత 12 సంవత్సరాల నుంచి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇక్కడి ప్రజల అందరికీ రెప్పవాలితే వారికి అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామన్నారు. కోడుమూరులో ఏ నాడు వైకాపా జెండాను పట్టని వారు, ఇక్కడ స్థానికంగా ఉండని వారిని కోడుమూరుకు పరిచయం చేస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఏలా గెలుస్తుందన్నారు. అందుకే ఈ విషయంపై వైసీపీ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోడుమూరు అసెంబ్లీ ఇన్‌చార్జుగా ఎంపిక చేసిన ఆదిమూలపు సతీష్ నియామకంపై పున:రాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, కర్నూలు, సి.బెళగల్ మండలాల్లోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరులో గడ్డివాము దగ్ధం...



**మిడుతూరు, జనవరి21, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని చర్చి సమీపంలో గడ్డివాము అగ్నికి ఆహుతి అయ్యింది. గడ్డివాముకు నిప్పు అంటుకొని మంటలు చెలరేగడంతో సమీపంలోని ప్రజలు గమనించి వెంటనే మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అప్పటికే గడ్డివాముతో పాటు సమీపంలో ఉన్న కంది, శనగ పొట్టుతో పాటు ఇతర గ్రాసానికి కూడా మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే మంటలను అదుపులోకి తెచ్చిన గ్రాసం ఏమిటికీ పనికిరాకుండా బూడిదగా మారింది. బూడిద పాలైన గ్రాసం దాదాపు రూ.లక్ష విలువ ఉంటుందని తెలిసింది. కళ్లంలో ఉన్న తన గడ్డివాముకు నన్ను నష్ట పరచడానికే నిప్పు పెట్టారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతు రామలింగం కోరుతున్నాడు.

## తేదేపాలో చేరిన మాజీ సర్పంచ్ సీతారామయ్య

### - పార్టీలో చేరిన కార్యకర్తలను వేధిస్తే సహించేదిలేదు బీసీ హెచ్చరిక



**కొలిమిగుండ్ల, జనవరి21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన వాల్మీకి సంఘం నాయకులు, కొలిమిగుండ్ల మాజీ సర్పంచ్ దేవనకొండ సీతారామయ్య తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని తేదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ సీతారామయ్య, తలారి రమణ తదితర 65 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారని ఇటువంటి ఘటనలకు పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు. ఇటీవల గ్రామంలో పలువురు యాదవ సంఘం సభ్యులు తేదేపాలో చేరితే స్థానిక వైసీపీ నాయకులు వారిని బెదిరించారంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ పార్టీలోకైనా వెళ్లే హక్కు వారికి ఉంటుందని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమంటూ బీసీ జనార్ధన్‌రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. మాజీ సర్పంచ్ సీతారామయ్య వారి అనుచరులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ దౌర్జన్యాలు సహించలేకే పెద్దఎత్తున టీడీపీలోకి వలసలు వస్తున్నాయని ఈ సందర్భంగా బీసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల టీడీపీ నాయకులు అందె రాము, కొండసుంకేసుల వెంకటేష్, టైలర్ వెంకటరాముడు, పోరెడ్డి చిన్నపురెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### - ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి

**బేతంచెర్ల, జనవరి21, ప్రభాతవార్త:** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తుంటే చలో విజయవాడ పేరుతో బయలుదేరిన అంగన్‌వాడీలను మావోయిస్టులుగా, ఉగ్రవాదులైనట్లుగా ఎక్కడికక్కడ పోలీసులను అరెస్ట్ చేసినంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని అంగన్‌వాడీ వర్కర్ల హక్కులను సాధించుకునే తీరుతామని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు యల్లయ్య, వై.బి.వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని గత 41 రోజులుగా సమ్మె చేస్తున్నా చర్చల పేరుతో కాలయాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలు చలో విజయవాడ కార్యక్రమానికి ఆదివారం బయలుదేరుతుంటే బేతంచెర్ల, ఆర్ఎస్ రంగాపురం రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లల్లో పోలీసులు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు అక్కాచెల్లెమ్మలకు ముద్దులు పెట్టి నోటికాడి ముద్ద లాగేసుకున్నా జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో అంగన్‌వాడీలు తగిన గుణపాఠం తప్పక చెబుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తే తమ సమస్యలను ఎలాగ పరిష్కరించుకోవాలో తెలుసునన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కార్యదర్శి అదే విధంగా యూనియన్ల ప్రధాన కార్యదర్శులు విజయవాడలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతుంటే వారి దీక్షను భగ్నం చేసేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న సిగ్గుమాలిన ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ఖండిస్తున్నారని వారు గుర్తు చేశారు. ఏది ఏమైనా సమస్యలను పరిష్కరించేంతవరకు వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే మండల కేంద్రాల్లోను ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.కె.నాగలక్ష్మి, గుల్జార్‌బీ, మాణిక్యవీణ, శోభారాణి, శివలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర పై అవగాహన



**చాగలమర్రి, జనవరి21, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవంగలి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బంగారు షరీఫ్, ఆయా శాఖల అధికారుల సమక్షంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మొబైల్ వాహనం ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు .ప్రమాదభీమా, సుకన్యసమృద్ధి, బాలికల బంగారు భవితవ్యం గురించి వివరించారు. ఈనెల 26వ తేది వరకు ఆయా గ్రామాల్లో సంకల్పయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఎంపిహెచ్‌వో వెంకటేశ్వర్లు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ లెనిన్ వర్ధంతి వేడుకలు

**కోడుమూరు, జనవరి 21, ప్రభాతవార్త :** స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్మిక మహోపాద్యాయులు కామ్రేడ్ వి.ఐ లెనిన్ శత వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు కామ్రేడ్ లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని రాజ్యాన్ని నిర్మించిన మహా విప్లవ నాయుకుడు ఆదర్శ మార్గాలను ప్రతి కామ్రేడ్లు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీరాములు, రంగస్వామి, మధు, నాగరాజు, రాము, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి.. బిజెపి కట్టుబడి ఉంది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాలేని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు తమ స్టిక్కర్లు వేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలు హైజాక్ చేశాయని అరోపించారు. ఓర్వకల్లు విమానాశ్రయం ఏర్పాటుకు బిజెపి నిధులు ఇచ్చిన విషయం గుర్తిచేశారు. అయోధ్యలో బలరాముడు విగ్రహ ప్రతిష్టకు అన్నిరాష్ట్రాలు సెలవు ప్రకటిస్తే ఏపీ ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడం శోచనీయం అన్నారు. బిజెపి జనసేన పొత్తు కొనసాగుతుందని, తెలుగుదేశంతో పొత్తు అదిష్టానం చుసుకుంటుందన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఏమిచేసిందని అభియోగం మోపుతుందన్నారు. రాష్ట్రానికిచెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పిన విషయం గుర్తుచేశారు. నంద్యాలలో బిజెపి నాయకుల్లో కొత ఉత్సాహంతో అంకితభావంతో బైరెడ్డి శబరి, భూమా కిశోర్‌రెడ్డి, అభిరుచి మధుతో పాటు కార్యకర్తలు అభిమానులు ఉన్నారని బిజెపి విజయం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈసమావేశంలో పార్లమెంటులోని అసెంబ్లీ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల విష ప్రచారాలను ప్రజలు నమ్మరు..

**(మొదటి పేజీ తరువాయి ) :** నుండి 15 మంది అర్హత పొందారని వివరించారు. ముఖ్యమంత్రి ప్రశంసలు పొందటం గర్వంగా ఉంది:ప్యాపిలిలో చదువుకుని ముఖ్యమంత్రి ప్రశంసలు పొందడం గర్వంగా ఉందని విద్యార్థిని జయశ్రీ తెలిపారు. హుసేనాపురం పాలిటెక్నిక్ కాలేజిని ఏర్పాటు చేయడం వల్లనే అవకాశం వచ్చిందని, కాలేజిలో అధ్యాపకుల ప్రోత్సహం వల్లనే రాష్ట్రస్థాయిలో పదవ ర్యాంకును సాధించామని పేర్కొన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..శ్రీరాములు**

రాష్ట్ర వ్యాప్తంగా, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రతిపక్షనాయకులు చర్చకు సిద్ధమా అని మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు సవాలు విసిరారు. మేలు చేసే నాయకులు బుగ్గనను మూడవసారి లక్ష మెజారిటితో గెలిపించుకుంటామని ప్రకటించారు. 2500 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బుగ్గనను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, జిల్లా కలెక్టరు మనజీర్‌జీలాని సామూన్, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, పుల్లారెడ్డి, దిలీప్‌చక్రవర్తి, మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, సీమ సుధాకర్‌రెడ్డి, పెద్దపూజర్ల భాస్కరరెడ్డి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి - ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్



**బేతంచెర్ల, జనవరి21, ప్రభాతవార్త:** దేశంలో ప్రమాదాలకు డ్రైవర్లే కారణమంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నిరంకుశమైన, దుర్మార్గమైన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు వై.బి.వెంకటేశ్వర్లు, లారీ వర్కర్స్ సీనియర్ నాయకులు సాధిక్ హుస్సేన్, రామాంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు ఉపాధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన లారీ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ దేశమంతా ఆయన సొంత సొత్తు అయినట్లు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ల పై కఠినాతికఠినంగా జైలు శిక్షలు, భారీ పెనాల్టీలు వేసి హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకురావడం దారుణమన్నారు. ఈ చట్టంలో పది సంవత్సరాల జైలుశిక్ష, రూ.7లక్షల జరిమానా విధిస్తామంటూ చట్టం చేయడం డ్రైవర్ల కుటుంబాలకు గొడ్డలిపెట్టులాంటిందని వారన్నారు. ఏ డ్రైవర్ అయినా తన ఇష్టదైవాన్ని తలుచుకుని ఎటువంటి ప్రమాదం జరగకుండా తిరిగి ఇంటికి చేరాలని కోరుకుంటాడన్నారు. తమ కుటుంబం పోషణ కోసం డ్రైవర్ వృత్తిని చేస్తున్నారని అటువంటి వారిని దోషులుగా ఎలా నిర్ధారిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, జీపు, కారు డ్రైవర్లు జె.శ్రీనివాసులు, సిహెచ్ మద్దిలేటి, కె.రాము, మద్దయ్య, కృష్ణమూర్తి, రామచంద్రుడు, వెంకటరాముడు, నాగేశ్వరరావు, గోరంట్ల, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి ఎంపిక



**చాగలమర్రి, జనవరి21, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పండు అనే విద్యార్థి జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. ఈ విద్యార్థి గత నెల 19వ తేది నుండి 21వ తేది వరకు నంద్యాల జిల్లా మిడుతూరులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ బేస్‌బాల్ అండర్-14 బాలుర విభాగంలో జిల్లా జట్టు తరుపున పాల్గొని ప్రతిభకనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారని పీడీ దాదాపీర్ తెలిపారు. ఈనెల 28వ తేది నుండి 31వ తేది వరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కోర్బాలో జరగబోయే జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-14 బాలుర బేస్‌బాల్ పోటీల్లో మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. జాతీయస్థాయి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, శివశంకర్, అంబటి రాజశేఖర్‌రెడ్డి, నారాయణ మూర్తి, మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం, సురేశప్ప, సహదేవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్యబాబు, భవాని, ఉపాధ్యాయేతర బృందం బసవరాజు, శైలజా, మధురిమ, పీఈటీ భారతిలు అభినందించారు.

## వైకాపాను నమ్మి మరొకసారి మోసపోవద్దు - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, జనవరి21, ప్రభాతవార్త:** ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ మోసపూరిత వాగ్ధానాలను నమ్మి మరొకసారి మోసపోవద్దని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శివనందినగర్ ఏరియాలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే ఆ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు, మహిళలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగంగానే తేదేపా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల బుక్‌లెట్‌ను బీసీ ఇందిరారెడ్డి ప్రతి ఇంటికి తిరుగుతూ అందజేశారు. అనంతరం ఆరు గ్యారెంటీ పథకాలను వారికి వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు. ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ వేయకుండా నట్టేట ముంచేశారని ఆమె విమర్శించారు. అలాగే రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడమే కాకుండా వారికి అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు ధరలు కూడా పెంచడం జరిగిందని ఆమె ఆరోపించారు. కొత్తగా రైతన్న మోటర్లకు మీటర్లు బిగిస్తామని వారిని భయభ్రాంతులకు గురిచేయడం చాలా దారుణమన్నారు. అదే విధంగా ఈ వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె ఆరోపించారు. మొట్టమొదటిసారిగా మహిళల సాధికారత కోసం మహిళల డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత తేదేపా అధినేత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. అదే విధంగా మహిళలు ఏదానిలో తక్కువ కాదని వారికి తెలిసేలా చేయడం జరిగిందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం జరిగిందని వారిని శక్తివంతులుగా మార్చడం జరిగిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఇటీవలే టీడీపీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని ఆమె తెలిపారు. 18-59 సంత్సరాలోపు మహిళలకు నెలకు రూ.1500ల చొప్పున సంవత్సరానికి రూ.18వేలు ఇవ్వాలని తేదేపా నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే మహిళలు ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో ప్రయాణించేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించడం జరిగిందన్నారు. ఏడాదికి వంట గ్యాస్ సిలిండర్లు అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు అందించే విధంగా నిర్ణయించి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, విత్తనాలు సబ్సిడీ ధరలకు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మన రాష్ట్రానికి అనేకమైన పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు నిరుద్యోగ యువతకు యువగళం నిధి ద్వారా ప్రతినెల రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంతే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా తేదేపా పరిపాలన కొనసాగుతుందని ఆమె తెలిపారు. కావునా రానున్న 2024 ఎన్నికల్లో తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకోవడంతోపాటు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో సాయిసుమంత్ ప్రతిభ



**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని 6వ వార్డు నాయిబ్రాహ్మణ వీధికి చెందిన విద్యార్థి బూర్గులసాయి సుమంత్ నెట్‌బాల్ జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించాడు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో జరిగిన జాతీయస్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీల్లో ఎస్‌డీఆర్ కళాశాలకు చెందిన సాయి సుమంత్ అనే విద్యార్థి ప్రతిభకనబరిచినట్లు కరస్పాండెంట్ శనివారపు కొండారెడ్డి, కోచ్‌లు తేజస్విని, నవీణ్‌కుమార్‌లు తెలిపారు. కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న సాయిసుమంత్ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు బాస్కెట్‌బాల్, నెట్‌బాల్, స్విమ్మింగ్ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారన్నారు. జాతీయస్థాయిలో సాధించిన ప్రశంసాపత్రాలను, మెడల్స్‌ను ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి సాధించిన షీల్డ్స్‌ను, ప్రశంసాపత్రాలను చూపించి అంతర్జాతీయస్థాయిలో ఆడటానికి సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ కాలనీకి చెందిన సాయిసుమంత్ జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభను చాటడం హర్షణీయమన్నారు. అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టీచర్ మధు, గౌరవాధ్యక్షులు శ్రీరాములు, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల నూర్‌బాషా సంఘం ఏర్పాటు



**చాగలమర్రి, జనవరి21, ప్రభాతవార్త:** చాగలమర్రి దూదేకుల నూర్‌బాషా సంక్షేమ సంఘ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు ఆర్.మహబూబ్ బాషా మాట్లాడుతూ మండల దూదేకుల నూర్‌బాషా సంఘ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా పీరయ్య, నాదెళ్ల బాబయ్య, మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు పెద్ద దస్తగిరి, బాషా, జిలాన్ బాషా, దస్తగిరి, కోశాధికారి డి.పెద్ద లాల్‌బాషా, డి.దస్తగిరి, ప్రధాన కార్యదర్శి మస్తాన్, దస్తగిరి, యూత్ అధ్యక్షులు ఇమాంబాషా, ప్రచార కార్యదర్శి ఫకృద్దీన్, బాబు, కమిటీ ఇన్‌చార్జ్ లాల్‌బాషా, కన్వీనర్ సుబ్బరాయుడులను ఎంపిక చేశామన్నారు. అలాగే ఈసీ సభ్యులుగా లాల్ మొహిద్దీన్, ఖాసీం, దండయ్య, మాబు షరీఫ్, చిన్నపీరయ్య, పూల ఫకృద్దీన్, చిన్న మస్తాన్, ఓబులేసు, సుబ్బ దస్తగిరి, పెద్ద పీరయ్య, మస్తాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నమన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పెద్దలు పూలమాలవేసి సత్కరించారు.

## అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా బైక్ ర్యాలీ



**గడివేముల, జనవరి21, ప్రభాతవార్త;** అయోధ్యలో సోమవారం ప్రతిష్టించ బడుతున్న సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆదివారంనాడు మండలకేంద్రం గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.రామేశ్వరరావు ఆధ్వర్యంలో గడివేముల నుంచి కొరటమద్ది వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందువులందరూ, రామభక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ముందుగా బైకు ర్యాలీలో భాగంగా స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజరాజేశ్వరి పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరరావు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా రామ భక్తులు, హిందువులందరూ భక్తిభావం చాటుతూ తమ తమ బైక్‌లపై ర్యాలీలో పాల్గొని జై శ్రీరామ్ జెండాలతో జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. గడివేముల, బూజునూరు, గ్రంధివేముల, గడిగరేవుల, తిరుపాడు, కొరటమద్ది, బిలకలగూడూరు, తలముడిపి, గని, మంచాలకట్ట గ్రామాల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు ఎం.రామేశ్వరరావు, కృష్ణకాంత్, రవి, ఒందుట్ల గణేష్‌రెడ్డి, భీమిశెట్టి, మల్లికార్జున, రేవూరి షణ్ముఖసాయి, ఈపూరి మహేష్‌బాబు, ఈపూరి లక్ష్మీనారాయణ, గ్రందే అనిల్‌కుమార్, గూటురు వెంకటేశ్వర్లు, రేవూరి శ్రీనివాసులు, టీచర్ సుబ్బరాయుడు, డీలర్ శీను, బీవీఎన్ రాజు, గిరిబాబు, కుమ్మరి మద్దిలేటి, శ్రీనాథ్, డిష్ సుబ్బయ్య, బాలవీర అంజి తదితర రామ భక్తులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు

**కోడుమూరు, జనవరి 21 , ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గంలోని ఇ.తాండ్రపాడు లో గ్రామంలో జరిగిన వాలీవాల్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఆదివారం నాటితో ఈ క్రీడలు ముగిసాయి. ఈ పోటీలకు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి 16 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను క్రీడా కారులు వారి ప్రతిభను చాటి చూపరులను అబ్బురపర్చారు. వాలీబాల్ క్రీడాకారుల ఆటలను ఇక్కడి వచ్చిన వారందరికీ ఎంతో ఆహ్లాదకరంగా క్రీడాలు సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేషపోగు కిర్మణయి బహుమతలు అందజేశారు. పోటోల్లో మొదటి బహుమతిని సాధించిన జట్టుకు ఆమె 20వేల రూపాయలను అందించారు. ఈ కార ్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు పూర్ణచంద్రరావు, జయక్రిష్ణ, తులస్సీ, గౌరీలు పాల్గొన్నారు.

## అయోధ్య సంబరాల్లో ఊరువాడ...



**మిడుతూరు, జనవరి21, ప్రభాతవార్త;** అయోధ్య సంబరాలతో దేశవ్యాప్తంగా ఊరువాడ జై జై శ్రీరామ్ అనే నామస్మరణంతో సంబరాలతోమునిగి తేలుతున్నాయి. నేడు అయోధ్యలో జరగబోయే భగవాన్ బాలశ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి దేశమంతా పండగ వాతావరనం నెలకొంది. గ్రామాల్లోని వీధుల్లో సంబరాలు ఊరేగింపులతో పాటు గృహాలపై జై శ్రీరామ్ అంటూ జెండాలు ఎగురవేస్తున్నారు. అలాగే కొన్నిచోట్ల భజన కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. మండలకేంద్రమైన మిడుతూరులో గోవింద మాలధారుడు నాయుడు జైశ్రీరామ్ అంటూ నామ జపంతో జెండా పట్టుకుని ఊరంతా కలియ తిరుగుతూ తన భక్తిని చాటుకుంటున్నాడు.

## హనుమాన్‌కు చలి పట్టింది....



**మిడుతూరు, జనవరి21, ప్రభాతవార్త;** ఇది చలికాలం ఈ సీజన్‌లో మనిషి చలి నుంచి తట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తాడు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఉదయం తెల్లవారుజామున చలిమంట వేసుకోవడం ఆనవాయితీ కొనసాగుతుంది. అయితే పక్షులు, జంతువులకు దాదాపు చలి నుంచి తట్టుకునే శక్తి ఉండడం సహజం. కొన్ని జంతువులు చేసే చేష్టలు ప్రత్యేకంగా పలువురిని ఆకర్షించే విధంగా ఉంటాయి. మండలకేంద్రమైన మిడుతూరులో ఉదయం బస్టాండ్ ఆవరణలో పలువురు చలిమంట వేసుకొని వెళ్లిపోగా కోతులు చలి మంట వద్దకు చేరుకొని వేడిని ఆస్వాదించాయి. ఈ దృశ్యం పలువురినే ఆకర్షించింది.

## కులగణనకు ప్రజలు సహకరించాలి



**బనగానపల్లెరూరల్, జనవరి21, ప్రభాతవార్త:** ప్రజలు కులగణనకు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఇల్లూరుకొత్తపేట సచివాలయం పరిధిలో గల మిట్టపల్లె గ్రామంలో మనోహర్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కులగణన ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేది వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కులగణన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో లేని ప్రజలు ఫిబ్రవరి 5వ తేదిలోపు వారికి సంబంధించిన సచివాలయాల వద్దకు వెళ్లి వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ జగదీశ్వరరెడ్డి, ఉపేంద్రారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల తొలగింపులో స్వల్ప ఉద్రిక్తత

**నందికొట్కూరు, జనవరి 16, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీల తొలగింపును అదివారం మున్సిపల్ అధికారులు చేపట్టారు. అయితే ఫెక్సీలు తొలగిస్తున్నారని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుగా పటేల్‌సెంటర్‌కు చేరుకుని టిడిపి ఫ్లెక్సీల తొలగింపును అడ్డుకున్నారు. ఇతర పార్టీల ఫ్లెక్సీలు తొలగించాకే తమ పార్టీ ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఫ్లెక్సీలు తొలగిస్తున్న సమయంలో ట్యాంక్ ఏరియాలో వైసిపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. సిఐ ప్రకాష్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారుల అదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది అన్ని పార్టీల ఫ్లెక్సీలు తొలగిస్తున్నారని, ఇందులో రాజకీయ జోక్యం ఏమీ లేదని, ఇరు పార్టీల వారికి సర్ది చెప్పడంతో నాయకులు, కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# అంగన్‌వాడీ మహిళలపై కనికరం లేని కసాయి ముఖ్యమంత్రి జగన్

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి**



**ఆలూరు,జనవరి 21,ప్రభాతవార్త**

అంగన్‌వాడీ మహిళలపై కనికరం లేని కసాయి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి ,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జయశ్రీ,బాలరంగమ్మ,ప్రభావతిలు అన్నారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె 41వ రోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంబేద్కర్ సర్కిల్‌లో 41ఆకారంలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలను పరిష్కరించమని అడుగుతున్నా కసాయివాడిలా మహిళలని చూడకుండ తప్పుడు నోటీసులు ఇస్తూ తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి మాజీ అయ్యే సమయం ఆసన్నమైందన్నారు. మహిళలను 41రోజులుగా రోడ్లపై కూర్చోబెట్టిన నీకు,నీ ప్రభుత్వానికి పుట్టగతులుండవన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు,పెన్షన్ 50శాతం ఇవ్వాలని,మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలలో మార్పులు చేయాలని అడుగుతున్నామన్నారు. ఇవేవీ పరిష్కరించకుండ ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తూ బెదిరింపులకు పాల్పడడం ప్రభుత్వ అవివేకమన్నారు. అంగన్ వాడీలను విస్మరిస్తే ప్రభుత్వానికి పుట్టగతు లుండవన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ,అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మి, సరస్వతి, సుజాత,వెంకటలక్ష్మి,ఆలూరు ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు ముందస్తు నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడం దారుణం

**ఆలూరు,జనవరి 21,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ నాయకురాళ్లకు ముందస్తుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయించడం దారుణమని సిపిఎం మండల కన్వీనర్ షాకీర్ అన్నారు. అంగన్‌వాడీలు విజయవాడకు వెళుతున్నారని ఆదివారం సిఐటియు,అంగన్‌వాడీ నాయకులకు ముందస్తుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ మహిళలు 41రోజులుగా సమ్మె చేస్తుంటే వారి సమస్యలు పరిష్కరించకుండ అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. సిఎం జగన్ ఇంత నీచానికి దిగజారడం దురదృష్టమన్నారు. అత్యధికంగా ఉన్న మహిళా ఓటర్లు ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. విజయవాడకు ఎక్కడ వెళ్తారో అని ముందస్తు నోటీసులు ఇచ్చి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టులు కాదు..దమ్ముంటే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇలాగే ఉంటే రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించడానికి సిఎం ముందున్నట్లు భావించాలని,రాష్ట్రంలో జరిగే అన్నింటికీ భాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు.

# వాల్మీకి బోయల ఆత్మగౌరవ రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన నాయకులు



**హొళగుంద,జనవరి 21,ప్రభాతవార్త**

ఆలూరు పట్టణంలో వాల్మీకుల ఎస్‌టి సాధన కోసం గత 4రోజుల నుండి వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ చేపట్టిన వాల్మీకి బోయట ఆత్మగౌరవ రిలే నిరాహార దీక్షకు హొళగుంద మండల వాల్మీకి బోయ యువనాయకులు ఆదివారం సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పెద్దహ్యాట శ్రీరంగ,దిడ్డి తిక్కస్వామిలు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కూడా బోయ వాల్మీకులకు మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. ఎందుకంటే ఎటువంటి కులవృత్తి లేని బోయ వాల్మీకులుగా ఈ దేశంలో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. విద్య,ఉపాధికి నోచుకోని బోయ వాల్మీకులు ఉన్నత విద్య చదవాలన్నా,ఉన్నత స్థాయికి జీవన ఉపాధి కోసం ఎదగాలన్న ఎస్‌టి సాధన ఏకైక మార్గం కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో కల్పిస్తామంటూ వైసిపి అధినేత సిఎం జగన్ పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటి అసెంబ్లీలోని బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి నాలుగున్నరేళ్ల గడుస్తున్నా ఇప్పటికీ తీర్మాణం జరగలేదన్నారు. కేంద్రప్రభుత్వం కూడా గతంలో బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామంటూ సాక్ష్యాత్తు ప్రధాని మోడీ హామీ ఇచ్చారన్నారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దహ్యాట వీరేష్,రారాయి సిద్దు,హైకల్ మల్లికార్జున,పులి మల్లయ్య,శ్రీను,వెంకటేష్,మల్లి,మహేష్,బోయ వాల్మీకి కుల బాంధవులు,యువ నాయకులు పాల్గొన్నారు.

# సిసిఎస్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం మంజునాథ్‌రెడ్డి




**నంద్యాల క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం మంజునాథ్‌రెడ్డి ఆదివారం పదవీబాధ్యతలుచేపట్టారు. ముందుగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని బోకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లా జమ్ములమడుగు రూరల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. గతంలో వన్‌టౌన్ ఎస్‌ఐగా పనిచేసి సిఐగా ప్రమోషన్‌పై బదిలీపై వెళ్లారు. నేరాలు అరికట్టడంలో గట్టిచర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్రంలో విశ్వబ్రహ్మణుల... కార్పొరేషన్ అభివృద్ధి శూన్యం

**: పేదరికంలో నలుగుతున్న విశ్వబ్రాహ్మణుల జీవితాలపై చిన్న చూపు**

**: ఏ జిల్లాకు ఎంత నిధులు కేటాయించారో చెప్పాల్సిన బాధ్యత చైర్మన్ పై ఉంది**

**: ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన బాణాల మోహనా ఆచారి**



**ఆత్మకూరు జనవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి పేదరికంలో నలుగుతున్న విశ్వబ్రాహ్మణుల కుటుంబాలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తుంటే కేవలం కార్పొరేషన్ లో చైర్మన్ పదవి అలంకరణ తీసుకున్న తోలేటి శ్రీకాంత్ విశ్వబ్రాహ్మణులకు ఏం చేశారో చెప్పాల్సిన బాధ్యత తమపై ఎంతైనా ఉందని శ్రీశైలం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణుల వైసీపీ సీనియర్ నాయకులు ఇంద్రేశ్వరం గ్రామ నాయకుడు బాణాల మోహనా ఆచారి పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పరిపాలనలో విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ లో పట్టించుకునే నాధుడే కరువయ్యారని వివరించారు సంవత్సరం మారిన విశ్వబ్రాహ్మణుల తలరాతలు మారడం లేదని అన్నారు ప్రభుత్వం ఎన్ని కోట్లు నిధులు కేటాయించింది. ఏ జిల్లాకు ఎన్ని నిధులు అమలు చేశారు అనే విషయాలన్నీ విశ్వబ్రాహ్మణులకు చెప్పాల్సిన బాధ్యత కార్పొరేషన్ చైర్మన్ తాలేటి శ్రీకాంత్ పై ఉందని సూచించారు ఇంతవరకు ఏది నెరవేర్చకుండా కేవలం పదవులతోనే సరిపెట్టుకుంటూ ఏ ఆలయానికి ఎంత నిధులు ఖర్చు చేశాము అని వివరాలు చెప్పాల్సినప్పటికీ అవి ఎందుకు విశ్వబ్రాహ్మణులకు తెలియజేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం ద్వారానే ఏ జిల్లాకు ఎంత నిధులు కేటాయించారు అని అడిగి ధైర్యం మాకు ఉందని మీడియా ముందు స్పష్టం చేశారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకపోతే తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకోక తప్పదని ఘాటుగా హెచ్చరించారు

# ఏఈఓల పదోన్నతులకు ప్రభుత్వం సానుకూలం

**- ఏఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వి.వేణుమాధవరావు**



**మంత్రాలయం,జనవరి 21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఏఈఓ(అగ్రికల్చర్ ఎక్ స్టెన్షన్ ఆఫీసర్)ల పదోన్నతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఏఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డివి.వేణుమాధవరావు అన్నారు.ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం విచ్చేశారు.వీరు ము ందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళహారతులిచ్చారు.అనతంరం శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిత్వరలోనే ఏఈఓలకు పదోన్నతులపై ప్రభుత్వం తరుపున తీపికబురు అందుతుందన్నారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌లను సైతం పరిష్కరిస్తామని కమీషనర్ హరికిరణ్ హామీ ఇచి ్చనట్లు తెలిపారు.వేణుమాధవరావును మంత్రాలయం మండల ఏఈఓ నరసి ంహుడు దుశ్శాలువా,పూలబొకేతో ఘనంగా సన్మానించారు.మంత్రాలయం వచ్చి ఏఈఓలకు తీపికబురు చెప్పినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వీరివెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.సత్యనారాయణ,కోశాధికారి సుభాని పలువురు ఏఈఓలు ఉన్నారు.

# శ్రీశైలం సర్కిల్ ఇన్స్పేక్టర్‌గా భాధ్యతలు స్వీకరణ

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి21,ప్రభాతవార్త**



నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్‌గా నూతనంగా జి.ప్రసాదరావు ఆదివారంనాడు భాధ్యతలను శ్రీశైలం సర్కిల్ కార్యలయంలో భాధ్యతలను స్వీకరించారు.ఈయన చిత్తూరులో పనిచేస్తు బదిలిపై శ్రీశైలం వచ్చారు.ఈక్రమంలోనే నూతనంగా భాధ్యతలు చేపట్టిన సి.ఐకి ఒకలవ పట్టణ ఎస్.ఐ లక్ష్మణ్‌రావు,టుటౌన్ ఎస్.ఐ గంగయ్య యాదవ్,పోలిస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.గతంలో సిఐగా విధులను నిర్వర్తించిన దివాకర్‌రెడ్డి అనంతపురం రేంజికి బదిలీ చేయడం జరిగింది.

# ఉచితంగా కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



**పత్తికొండ,జనవరి 21,ప్రభాతవార్త :** పట్టణంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు జిల్లా మాజీ కెడిసిసి వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి,మాజీ ఎంపిపి నాగరత్నమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్యశిబిరంలో 4950మందికి కంటి పరీక్షలు చేసి వారిలో ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి కర్నూలుకు తరలించినట్లు తెలిపారు. పత్తికొండ ప్రజల నుండి ఎలాంటి లాభప్రేక్షణ లేకుండ తమ సొంత నిధులతో 2018 నుండి ప్రతి ఏడాది ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇంకా సేవలందించాలంటే పత్తికొండ ఎమ్మెల్యే టికెట్ తమలో ఒకరికి కేటాయిస్తే పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుకన్య, రామకృష్ణ,తరుణ్,గణేష్, వాణి,శేఖర్, పాలభాష, సుంకన్న, లింగన్న, నెట్టేకల్,దామోదరాచారి,శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓంకారంలో అడిషనల్ ఎస్పీ పూజలు

**బండిఆత్మకూరు, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఓంకారక్షేత్రంలో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు ఆయన కుటుంబ సభ్యులు ఓంకారేశ్వరునికి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, కాశీరెడ్డినాయన ఆశ్రమ నిర్వాహకులు పెప్సి నాగేశ్వర్‌రెడ్డి ఆలయ పూజారులు అడిషనల్ ఎస్పీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈసందర ్భంగా గంగా ఉమా సమేత సిద్దేశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు చక్రపాణి, మృగపాణిశర్మ స్వామి అమ్మవార్లకు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడిచే వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈయన ఎస్ఐ మల్లిఖార్జున, సిబ్బంది పాల్గొన్నారు.



# సంఖ్యా బలం ఉన్నా కాపులు రాజకీయంగా వెనుకబడ్డారు

**హరిరామజోగయ్య అశయాలను కాపులు సాధించాలి**

**ః కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు పూజల రాంభూపాల్‌రెడ్డి**

**నందికొట్కూరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త ః**

రాష్ట్ర జనాభాలో కాపుల సంఖ్య 22 శాతం ఉన్నా రాజకీయంగా వెనుకబడ్డారని, కాపు బలిజలు రాజ్యాధికారం సాధించాలని కృషి చేస్తున్న చేగొండి హరిరామజోగయ్య అశయాలను కాపులు సాధించాలని కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు పూజల రాంభూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. అదివారం పట్టణంలోని శ్రీ నవనంది హైస్కూల్ అవరణలో కాపు సంక్షేమ సేన 2024 క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాపులు అధిక సంఖ్యలో ఉన్నా కేవలం ఇతర పార్టీలకు ఊడిగం చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కర్నూలు జిల్లాలో ఇంతవరకు ఏ పార్టీ కూడా కాపు బలిజలలకు ఒక్క ఎంఎల్‌ఏ, ఎంపీ టికెట్‌ను కేటాయించలేదన్నారు. కాపులు సంఘటితంగా లేనందున వారిని ఇతర పార్టీలు తమ ఓటు బ్యాంక్‌గా

# తాగునీరు,విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని రూరల్,జనవరి 21,ప్రభాతవార్త**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో తాగునీరు,విద్యుత్ స ్థంబాల సమస్యలను పరిష్కరించాలని జనసేన మండల అధ్యక్షులు తాహెర్‌వలి, నాయకులు మాంతేష్‌లు అన్నారు. ఆదివారం నారాయణపురం గ్రామంలో జనసేన పార్టీ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామస్తులు గతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వచ్చినప్పుడు మాగ్రామంలో తాగునీటి సమస్య,విద్యుత్ స్థంబాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్లారని కానీ ఇప్పటివరకు చేయకుండ నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 15రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతున్నాయని ఎవరికి చెప్పినా మా తాగునీటి సమస్య పరిష్కారం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధిని,మౌలిక సమస్యలు విస్మరించిన ప్రభుత్వాన్ని,పాలకులను ఇంటికి పంపాలన్నారు. జనసేన-టిడిపి అభ్యర్థిని 2024లో గెలిపిస్తే గ్రామంలో తాగునీటి సమస్య మౌలిక సమస్యలతో పాటు గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అరకొర సంక్షేమంతో అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపిని ఓడించడమే ధ్యేయంగా ప్రజలందరు సహకరించాలన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తల రాకేష్, అయ్యప్ప,అజయ్,వీరేష్,బసవరాజు,వీరేష్,మంచాల రాజు,భీముడు తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికా వార్త....

**- వాస్తవాలను ప్రచురించే పత్రికలకే మనుగడ సాధ్యం**

**- వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**




**ఆదోనిటౌన్, జనవరి21, ప్రభాతవార్త;**

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికా వార్త దిన పత్రిక అని, వాస్తవాలను ప్రచురించే పత్రికలకే మనుగడ సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం 2024 నూతన సంవత్సర వార్త దినపత్రిక క్యాలెండర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్‌కుమార్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజలకు తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటి కప్పుడు ప్రజలకు వార్తలను, వాస్తవాలను తెలియజేస్తూ ప్రజల మన్ననలను పొందిన జాతీయ దినపత్రిక వార్త అని చెప్పారు. కొన్నేళ్లుగా ఎంతోమంది అవినీతిపరులను వెలికి తీసి వారిని ఇరకాటంలో పెట్టి ఎంతోమందికి న్యాయం చేస్తూ ముందుకెళ్తున్న వార్త దినపత్రిక ప్రజల మదిలో చెరగని స్థానాన్ని సంపాదించుకుందన్నారు.. ఈ కారయక్రమంలో వార్త దినపత్రిక ఆదోని టౌన్ రిపోర్టర్ `సుధాకర్, బసవరాజు పాల్గొన్నారు.

# జీతమైన పెంచాలి..గద్దైనైనా దించాలి..!

**- ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు**



**ఆస్పరి,జనవరి 21,ప్రభాతవార్త :**

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా 41రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మనమంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వం దిగి వచ్చి జీతాలు పెంచేంతవరకు కలిసికట్టుగా పోరాడాలని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆస్పరి ప్రాజెక్టులో చేస్తున్న సమ్మెను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 41రోజుల నుండి సమ్మె చేస్తుంటే న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి తప్ప వారిని రకరకాలుగా భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. జీఓనం.2 పేరుతో టర్మినేషన్ పేరుతో ఇంకా అనేక రకాలుగా వాళ్ల భయభ్రాంతులకు గురి చేసి ప్రభుత్వం సమ్మె విఫలం చేయాలని ప్రయత్నిసో ్తందని దీనిని రాష్ట్రంలోని అంగన్‌వాడీలందరు ఐకమత్యంగా ఎదిరించి పోరాడుతున్నారన్నారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు అంగన్‌వాడీలు భయపడరని గతంలో అనేక ప్రభుత్వాలు ఇబ్బందులను ఎదిరించి తమ హక్కులను సాధించుకున్నారన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు,పార్టీలు మద్దతు ఉందని,మీరు ఇలాంటి బెదిరింపులకు భయపడకుండ ప్రభుత్వం ఎదిరించి నీ న్యాయమైన సమస్యలు పరిష్కరించుకోవాలని రైతుసంఘం జిల్లా కమిటీ కూడా మీ ఉద్యమాలకు సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు,మండల కార్యదర్శి రంగస్వామి,సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మసాల రవి,ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు జ్యోతి,వీరమ్మ,ప్రమీళ,రాణి,బేగం,లతా,మంజుల,చిట్టెమ్మమెహరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హొళగుంద,జనవరి 21,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు గిరిస్వామి,మనోహర్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ,మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# లెనిన్‌ను స్పూర్తిగా తీసుకోవాలి



**పత్తికొండ,జనవరి21,ప్రభాతవార్త:** నేటి యువత లెనిన్‌ను స్పూర్తిగా తీసుకుని జీవితంలో పైకి ఎదగాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు.పట్టణంలోని నాలుగు స్తంభాల మండపం వద్ద ఆదివారం లెనిన్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి రామచంద్రయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటిసారిగా సామాన్యవాదులకు సహకారం చేసి మహానేత లెనిన్ అన్నారు.లెనిన్ అనే పేరులోని మూడు అక్షరాలతో ప్రపంచమంతా ఆయన ఎన్నో ఉద్యమాలు చేపట్టారన్నారు.దేశంలో పెట్టుబడిదారి ఆర్థికవ్యవస్థలో సంక్షోభం పెరిగిపోతుందన్నారు.లెనిన్ ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజా సాహెబ్,గురుదాస్,కృష్ణయ్య,హనుమేష్,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర కార్యక్రమాన్ని తిలకించేందుకు తరలిరండి

**వెలుగోడు,జనవరి21,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శ్రీ లక్ష్మిప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన ఏర్పాటు చేసిన స్రీన్ ప్లేలో అయోధ్య రామమందిర ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులందరు తరలిరావాలని శ్రీ అక్షయసేవా ఫౌండేషన్ సెక్రటరీ,ఎంపీపీ లాలం రమేష్ గుప్త పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అక్షయసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50 వేల సరుకులతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వేల్పుల జైపాల్,వైకాపా ఉపాధ్యక్షులు కాసారపు రామ్మోహన్ రెడ్డి,మరియు బాలరాముని భక్త బృందం సభ్యులు కృష్ణార్జున్ రెడ్డి,పార్థసారధ రెడ్డి, లక్ష్మినారాయణ,ఆకుల సాయన్న,తలం సురేష్,జీవి, రమణగౌడు, నాగేశ్వరరావు, శేషాద్రి, ఆంజనేయులు, కేదార్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటసాని రామిరెడ్డి కార్పెంటర్స్ అసోయేషన్ కాలనీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**- దేవుడు ఆశీస్సులు,ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎందకైనా వెళ్లతా**

**- నా బలం నా కార్యకర్తలే - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కాటసాని రామిరెడ్డి కార్పెంటర్స్ అసోసియేషన్ కాలనీని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నుండి వందలాది మంది వైసీపీ నాయకులు,కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి కాటసాని రామిరెడ్డి కార్పెంటర్స్ అసోసియేషన్ కాలనీని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ ఎమ్మెల్యే బీసీకి బనగానపల్లె పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఏ కోశానలేదని తాను గెలిచిన తరువాత అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నారని తెలిపారు. అయితే దేవుని ఆశీస్సులు,ప్రజల ఆశీర్వదం నియోజకవర్గ అభివృద్ధి నేడు ఎలా జరుగుతుందో ప్రజలు చూస్తున్నారన్నారు.నియోజకర్గంలో అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీకి ఓటువేసిన ప్రజల మీద ఎందుకు ఇంత కక్షసాధింపు చేస్తున్నావో ప్రజలు గమనిస్తున్నారన్నారు.ప్రభుత్వ స్థలాలు పేదలకు రాకుండా అడ్డుపడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీకి మళ్లీ ఓట్లు అడిగే హక్కు ఎక్కుడుందని ఆయన ప్రశ్నించారు.2024 ఎన్నికల్లో బీసీకి ప్రజలే బుద్ధి చెప్పడానికి ఎదురుచూస్తున్నారని చెప్పారు.2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని,శాసనసభ్యునిగా తనను మరోమారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ గౌరవాధ్యక్షులు అబ్దుల్ ఫైజ్,అధ్యక్షులు మాలీ నబీ రసూల్,సెక్రటరీ మహమ్మద్ ఉసేన్,మెంబర్ కమ్మరి ఉమామహేశ్వరాచారి,గౌరవ సలహాదారులు ఖాదర్ బాషా,ట్రెజరర్ షబూల్,మెంబర్లు మహబూబ్ బాషా,అబ్దుల్ బాసిత్,రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,ఎంపిపి మానస వీణ,గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,ఈవో ఖలీల్,వైసీపీ మండల కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,వైసీపీ జిల్లా కార్యదర్శి పెద్దన్న,మండల కోఆప్షన్ మెంబర్ అనిల్,6వవార్డు మెంబర్ కె.సురేష్,వైసీపీ నాయకులు పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి,కూరగాయల రహిమాన్, చెరువుపల్లె పుల్లయ్య,చెరువుపల్లె సూర్యనారాయణ రెడ్డి, సూరా కిషోర్,ఎంపిటిపి పోలూరు వెంకటసుబ్బయ్య,పోలూరు కృష్ణ,కటిక కరీముల్లా, కొత్తపేట రమణ,యనకండ్ల సాంబశివారెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,సూనార్ ఇగ్బాల్,ఈసారి ఎల్లయ్య, ఈశ్వర్‌నాయక్,తమ్మడపల్లె వెంకట్రామిరెడ్డి,గౌండా మహబూబ్ బాషా,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,కార్పెంటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కర్ణాటక జడ్జి



**మంత్రాలయం,జనవరి 21,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక జడ్జి ఉమ ఆదివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి.పిఆర్‌ఓ వ్యాసారాజాచారి,ద్వారపాలక అనంతస్వామి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## 27న అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఆర్థిక మంత్రి బుగ్గన

**బేతంచెర్ల,జనవరి21,ప్రభాతవార్త:** మండలంలోని గోరుమానుకొండ గ్రామ సమీపంలో రూ.48కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈనెల 27వ తేదిన ప్రారంభించనున్నారని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు ఆదివారం తెలిపారు.రూ.36కోట్లతో నిర్మిస్తున్న మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాల,రూ.8కోట్లతో నిర్మిస్తున్న ఐటీఐ కళాశాల,రూ.4కోట్లతో నిర్మిస్తున్న ఎంఎస్‌ఎంఈ కేంద్రాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటిని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 27వ తేది శనివారం 2గంటలకు ప్రారంభించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## శ్రీశైల మల్లన్న సన్నిదిలో.. తెలంగాణా మంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి21,ప్రభాతవార్త** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారంనాడు తెలంగాణా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నరసింహ సతిసమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా



ఆలయ ఈఓ పెద్దిరాజు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో మంత్రి దంపతులుకు వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి మంత్రి దంపతులకు ఈఓ పెద్దిరాజు వారికి శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## వైసీపీ దౌర్జన్యాలకు చరమగీతం - మాజీ ఎమ్మెల్యే బీసీ



**కొలిమిగుండ్ల,జనవరి21,ప్రభాతవార్త:** ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన, దౌర్జన్యాలతో విసిగిపోయిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాల పై ప్రజలకు వివరిస్తూనే వచ్చే ఎన్నికల్లో తేదేపా గెలిస్తే చేపట్టబోయే పథకాల పై ప్రజలకు వివరించారు.వైసీపీ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు,రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ,తదితర మౌలిక సదుపాయాలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో వైసీపీ నాయకుల దౌర్జన్యాలు పెరిగాయని ప్రజల పై దౌర్జన్యం చేస్తూ వారి ఆస్తులను లాక్కునే పరిస్థితికి దిగజారిపోయారని బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అమ్మకు వందనం,ఆడబిడ్డ నిధి, రైతులకు అన్నదాత,యువగళం నిధి,మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం తదితర పథకాలతో ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.వైసీపీ ప్రభుత్వం అన్నింటా విఫలంకావడంతో ప్రజలు తేదేపా పాలన కోసం ఎదురు చూస్తున్నరన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామే శ్వరరెడ్డి,మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి,అంబటి జయలక్ష్మిరెడ్డి, కనకా ద్రిపల్లె టీడీపీ నాయకులు వీఆర్ లక్ష్మిరెడ్డి, పెద్దిరెడ్డి, రమణమ్మ,ఇటిక్యాల తోట శివారెడ్డి ,తెలుగు యువత అధ్యక్షులు పెట్నికోట ఉసేన్‌రెడ్డి,నంద్యాల ప్రసాదు, శివరామిరెడ్డి,వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదు

**నంద్యాల జిల్లా టిడిపి ఇన్‌చార్జ్ ః మాండ్ర శివానందరెడ్డి**



**నందికొట్కూరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త ః** వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయిందని, గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసిందని, వైసిపిని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని నంద్యాల జిల్లా టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. అదివారం మండలంలోని అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాండ్ర మాట్లాడుతూ చెత్త మీద కూడా పన్ను వేసి సిఎం జగన్మోన్‌రెడ్డి చెత్త ముఖ్యమంత్రిగా రికార్డు సాధించాడన్నారు. దేశంలో ఎక్కడా కూడా చెత్త మీద పన్ను వేసిన ప్రభుత్వాలు లేవన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధితో పాటు సంక్షేమం సాధించాలంటే టిడిపితోనే సాధ్య పడుతుందని, పాలనలో ఎంతో అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమలు స్థాపిస్తామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు, ఫర్టిలైజర్‌ను అందుబాటు ధరల్లో ఉంచుతామన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన వైసికి ఇక కాలం చెల్లిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ అర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, ముర్తుజావలి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపాడులో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి గడప గడపకు పర్యటన...



వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి

**కోసిగి, జనవరి 21, ప్రభాతవార్త** కోసిగి మండలం పల్లెపాడు గ్రామంలో మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి సోమవారం, మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటన చేస్తున్నట్లు వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.. మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి గురించి, ఇంకా జరగాల్సిన పనులు గురించి ఎంఎల్ఏ ప్రత్యేకంగా చొరవ తీసుకుని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ముఖ్యంగా కోసిగి మండలంలో పార్టీలకతీతంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఇందుకు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు.. కాగా ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి గురించి తెలుసుకుని గ్రామాల్లో ఇంకా సమస్యలు ఏవైనా ఉంటే ఎంఎల్ఏ దృష్టికి తీసుకురావాలని మురళీమోహన్‌రెడ్డి కోరారు.. కావున పల్లెపాడు గ్రామంలో సోమ, మంగళవారాల్లో జరుగుతున్న గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమంలో అధికారులు, సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, ప్రజలు పాల్గొని

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి21,ప్రభాతవార్త** శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

**- రూ.1.85 కోట్లతో సిసి రోడ్లు ప్రారంభం**

**- మాయగాళ్లు వస్తున్నారు జాగ్రత్త**



**నంద్యాల క్రైం, జనవరి 21,ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు సకల జనులకు సంక్షేమం అందుతుందని దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 18వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచనమ్మ, ఆవార్డు ఇంచార్జీ దేశం సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ముందుగా ఆవార్డు ప్రజలు ఆయనకు ఆఖండస్వాగతం పలికారు. సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తు పార్కులు, అర్బన్‌సెంటర్లు రూ.1.85 కోట్లతో సిసి రోడ్లను ప్రారంభించారు. అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చుస్తున్నాయన్నారు. అలాగే గత తెదేపా పాలకులు మాయమాటలతో మోసం చేయడానికి వస్తున్నారని తస్మాత్తు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి ఇంటింటా కట్టుకథలు చెబుతున్నారని అరోపించారు. వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలకు కట్టుబడి ప్రతిపథకాన్ని అమలుచేస్తుందని రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారనానరు. వైసీపీ ప్రభుత్వం మేలుచేసింది. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, డా.శశికళారెడ్డి, కౌన్సిలర్ పున్నా రాజేశ్వరీ, శోభారాణి, పున్నాశేషయ్య, పడగండ్ల సుబ్రమణ్యం, దేవనగర

## నేడు హరి హర క్షేత్రంలో ఉత్తర ద్వారం ప్రారంభం

**- ప్రత్యేక ఆహ్వానితులుగా హంపి పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య స్వామిజీ**





**కోడుమూరు,జనవరి 21 , ప్రభాతవార్త ః** హరి హర క్షేత్రమైన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్మితమవుతున్న ఆలయ పునఃనిర్మాణాలల్లో భాగంగా సోమవారం ఉత్తర నందీశ్వర ద్వారాన్ని ఎంతో వైభవంగా ప్రారంభిస్తున్నారు. ఆలయ ఉత్తర ద్వారాన్ని కరాణ్టక రాష్ట్రంలోని హంపి క్షేత్ర పీఠాధిపతులు విద్యారణ్య స్వామిజీ చేతుల మీదుగా ప్రారంభోత్సవాన్ని జరిపిస్తున్నామని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి తెలిపారు. అయోధ్య రామజన్మభూమిలో శ్రీరాముల దేవాలయ ఆలయ ప్రాణ ప్రతిష్ట రోజునే కోడుమూరు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ముందుగా స్థానిక శ్రీరాముల దేవాయలంలో హంపి పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య స్వామిజీ ప్రత్యేక పూజలు గావిస్తున్నామన్నారు. అనంతరం అక్కడి నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు సమస్త దేవాలయ కమిటి సభ్యులు,రాజకీయ పురప్రముఖులు, ఆయా దేవస్థానంలోని పండితులు,పురోహితులు అందరూ హాజరవుతున్నారని, ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు భక్తులు భారీగా తరలిరావాలని కోరారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్టు

**పత్తికొండ,జనవరి 21,ప్రభాతవార్త**



మాజీ నక్సలైట్ రాముడును హత్య చేసిన ముద్దాయిని అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ నక్సలైట్ పూజారి రాముడును ఈ నెల 6వ తేదీన పెండేకల్ ఆర్‌ఎస్‌లో బండరాయితో కొట్టిచంపిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కేసులో నింధితుడిని సిసి కెమెరాల ద్వారా గుర్తించినట్లు తెలిపారు. నింధితుడిని చెరుకులపాడు గ్రామానికి చెందిన మారెన్నగా గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు,తుగ్గలి ఎస్ఐ,సిబ్బంది తదితరులున్నారు.

## రైళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాం ; రైల్వే డీయస్పీ

**- రాయలసీమ ట్రైన్‌లో రూ.1 కోటి 95 వేలు స్వాధీనం**

**- నిందితుడు ఆదోనివాసిగా గుర్తింపు**



**ఆదోనిలీగల్, జనవరి21, ప్రభాతవార్త;** ఆదోని రైల్వే స్టేషనన పరిధిలో ఆదివారం రాలయసీమ రైలులో ఓ వ్యక్తి నుంచి రైల్వే పోలీసులు రూ.1 కోటి 95 వేలుస్వాధీనం చేసుకున్నారు. గుంతకల్ రైల్వే డీయస్పీ షేక్‌అబ్దుల్ అజీం ఆదివారం సాయంత్రం ఆదోని రైల్వే స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. రైల్వే ఎస్ఐ కె.గోపాల్, మంత్రాలయం రైల్వే ఎస్ఐ రామస్వామి, రైళ్లల్లో ముమ్మర తనిఖీలులు సిబ్బందితో కలిసి చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి 12;30 గంటల సమయంలో రైలులో అనుమానస్పద వ్యక్తిని తనికీ చేశారు. అతని బ్యాగులో రూ.1 కోటి 95 వేలు లభించడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదోనిలోని హవన్న పేటకు చెందిన కోల్కర్ మహ్మద్‌గా నిర్ధారణ చేశరన్నారు. ఇతను హైదరాబాద్ నుంచి ఆదోనికి వస్తుండగా పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ అక్రమ డబ్బుకు ఎలాంటి ఆధారాలు, బిల్లులు గానీ లేవన్నారు. స్వాధీనం చేసుకున్న ఈ అక్రమ డబ్బును ఇన్‌కమ్ ట్యాక్స్ అధిఆరులకు అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు రానున్న ఎ్నకల దృష్టిలో ఉంచుకొని ఈ దాడులు నిర్వహించామని డీయస్పీ తెలిపారు. రైల్వే గుంతకల్ ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు రైళ్లల్లో ముమ్మర తనికీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీసులు సాయి, శివరామ్, నాగరత్న, షేక్షావలి, మహేంద్రలు ఉన్నారు

## భక్తిశ్రద్దలతో సుంకప్పతాత ఉరుసు

**మంత్రాలయం,జనవరి 21,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని నాగలదిన్నె రోడ్డులో ఉన్న సుంకప్పతాత(వన్నూర్‌సా వలి) ఉరుసు ఆదివారం భక్తులు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.పీఠాధిపతి ఖాజాహుసేన్‌తాత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.ఉరుసు మహోత్సవం సందర్భంగా దర్గాను వివిధ రకాల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు.దర్గాను పట్టువస్త్రాలతో అందంగా అలంకరించారు.గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు సైతం దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఉరుసు మహోత్సవానికి తరలివచ్చిన ప్రముఖులకు పీఠాధిపతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముల్లాసాబ్‌లు రహంతుల్లా,మౌల,శేక్షావలి,చాంద్,అన్ను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# 2024లో మళ్లీ బిజెపిదే అధికారం..



**ఆస్పరి,జనవరి 21,ప్రభాతవార్త** రాబోయే 2024ఎన్నికల్లో మళ్లీ బిజెపి పార్టీ అధికారం చేపడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరి సమీపంలో ఉన్న రామతీర్థం పుణ్యక్షేత్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు అర్పణ నరసప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశ్వాసాన్ని వ్యక్తపరిచి సార్వత్రిక ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం చేసిన అనేక పథకాలు,కార్యక్రమాలను ప్రతి గ్రామస్థాయిలోకి తీసుకెళ్లామన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల సమస్యలనుద్దేశించి తాగునీరు, పరిశుభ్రత, కుళాయిలు, మరుగుదొడ్లు,డ్రైనేజీ రోడ్ల మరమత్తులు వాటి గురించి అడిగి తెలుసుకుని కేంద్రం నుండి ఇచ్చే నిధులను ప్రతి గ్రామస్థాయిలో సక్రమంగా వినియోగించి సమస్యలను పరిష్కరించుకుని అభివృద్ధి బాటలో ప్రతిపల్లెలు బాగుండాలని సూచించారు. అలాగే కిసాన్ సంయోజన కింద ప్రతి రైతుకు రూ.6వేలు,జీవనజ్యోతి రూ.12లతో ఇన్సూరెన్స్ చేసుకుంటే ప్రమాదవశాత్తు ప్రాణాపాయం జరిగితే రూ.2లక్షలు లబ్ది పొందవచ్చన్నారు. ప్రతి ఇంటికి ఉజ్వల గ్యాస్,సబ్కా సాద్,సబ్కా వికాస్ అనే లక్ష్యంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో,భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడీ ముందున్నారన్నారు. అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వెంకటరాముడు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదరిశ ఉపేంద్ర,జిల్లా అధికార ప్రతినిధి విజయ్‌కృష్ణ,జిల్లా కార్యదర్శి కాశమ్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేష్,మండల నాయకులు శీను,పప్పు లక్ష్మన్న,తలారి పులికొండ,హరిజన లక్ష్మన్న,వడ్డే రామదాసు,నాగేష్ నాయుడు, ఓబులేషు,చంద్రన్న,తులసి రాము,ఆంజనేయ,సుదర్శన్,ఓబిసి నాయకులు గోవింద్,నారాయణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.